REGD. NO. H 18

విడిప్రతి 0-25 పై.

28 6-68 శుక్రవారం

ఫోన్ : 335. స్థాపితం : 1958.
వొమ్మిన సుబ్రహ్మణ్యం
అండ్ సన్స్,
సంతపేట – నెల్లూరు
డీలర్లు: ఐరన్, హార్డువేరు, రంగులు, అన్నిరకముల టూల్సు, శానిటరీవేరు, తూకములు, కొలతలు. మేము అన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్లకు కావలసిన సరుకులు వెంటనే సప్లయి చేయగలము. "AVERY" ప్లాటుఫారం కాటాలు రెడీగాయున్నవి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 26

రైసుమిల్లు
సామానులు
తక్కువధరకు లభించును.
సాధు నారాయణరావు
అండ్ కో.,
సంతపేట – నెల్లూరు.
ఫోన్ : 417.
బాల్ బేరింగులు - బెల్టులు,
కొతమిషన్లబ్లేడు విక్రేతలు.

# అనుమానంలేదు–
# సిద్ధీపురం ఐ. ఆర్. 8
# $5\frac{1}{2}$ పుట్లూ పండింది!

( మా కర్షక విలేఖరి )

సిద్ధీపురంలో శ్రీ తేగా రమణారెడ్డికి ఐ. ఆర్. 8 ఎకరాకు 5 పుట్లా 14 తూములు పండాయంటే అంగీకరించినవారికంటే, అనుమానించినవారే ఎక్కువ. ఇదేదో ప్రచారానికి చెప్తున్నారని త్రోసివేసినవారు; ఎకరాకు ఐదుపుట్లు పండడమేమిటని ప్రశ్నించినవారు; పది సెంట్లు కోసిచూస్తే ఆ దామాషా వచ్చివుండవచ్చు గాని, అంతా రాసగొడితే అసలు సంగతి బయటపడకుండదు అన్నవారు- పలువురు, పలురకాలుగా వ్యాఖ్యానించారు. నిజంగా, నమ్మశక్యంగాని విధంగా వుండినది ఆ ఫలితం.

ఇప్పుడు నూర్పిడి పూర్తిఅయింది. రమణారెడ్డిగారు ఐ. ఆర్. 8 సాగుచేసిన విస్తీర్ణం 4 ఎకరాల 87 సెంట్లు. మొత్తం 29 పుట్లు 2 తూముల 11 ముంతల ధాన్యం వచ్చింది. ఈ లెక్కన ఎకరాకు 4708 కిలోల పంట అవుతుంది. (850 కిలోలు ఒకపుట్టి). వ్యవసాయశాఖవారు మొదట 10 సెంట్లు కోయించి, కొట్టించినప్పుడు ఎకరాకు 4875 కిలోల దామాషా లెక్కకు వచ్చింది. అంటే మొదటి అంచనాకంటే, పూర్తిగా నూర్పిడి అయినప్పుడు ఎకరాకు 167 కిలోలు తగ్గిందన్నమాట. 167 కిలోలంటే షుమారు 4 తూములనుకోండి. అంటే ఎకరాకు $5\frac{1}{2}$ పుట్లు నికరంగా పండినదన్నమాట.

10 సెంట్లు కోసినప్పుడు వడ్లు పచ్చిగా వుండి, తూకానికి ఎక్కువవచ్చాయి. ఇప్పుడు బాగా ఆరిపోయ్యాయి. అయినా ఆ అంచనాకు, దీనికి పెద్ద తేడాలేదు. ఇది గమనార్హం.

మొత్తానికి ఐ. ఆర్. 8. రైతులపాలిటి వరప్రసాదిని. రైతులు దీనిని నమ్మకోవచ్చు. దీనిని సాగుచేసి వృద్ధికిరావచ్చు; ఐ. ఆర్. 8 సాగు వ్యయప్రయాసలతో కూడినది. అశ్రద్ధ, ఖర్చుకు తగినట్లు తరవున్నప్పుడే రైతు వుత్సాహంగా విశేష కృషి చేయగలుగుతాడు; ప్రభుత్వంనుండి ఆ ప్రోత్సాహం రానప్పుడు, రైతు అంత శ్రమపడలేడు, అంతభారం మోయలేడు. కిణ్ణాసాక్షి వదలిపెట్టదలచుకుంటే ప్రభుత్వం ఐ. ఆర్. 8 వంటి అధిక దిగుబడి రకాలకు ధరపెంచక తప్పదు.

---



ఎకరాకు 4 పుట్లు ఫలితాన్నిచ్చిన అల్లీపురం సంకరతొన్న క్షేత్రం వ్యవసాయశాఖాధికార్లకు, ఆసక్తి అభినివేశంగల రైతులకు యాత్రాస్థలమైపోయింది. నిత్యం ఎంతోమందివచ్చి చూచిపోతున్నారు. విరగపండిన నాముస్తైరున; దాని మధ్య నిల్చొనివున్న వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సుబ్బరాజా ప్రభృతులదీ ర్ఘదన, ఆ ఫలితాన్నిచ్చిన రైతులను చిత్రంలో చూడవచ్చు.

# నెల్లూరులో పిల్లలదొంగ
## ఆ ఫోర్తుఫారంవిద్యార్థి తిరుగా తీసుకపోబడ్డాడు– తప్పించుకొనివచ్చాడు!

ఈ నెల 12 తేదీ మోసయుతంగా అపహరింపబడి, రైలు కంపార్టుమెంటులో కట్టివేయబడి, ఒంగోలువరకు తీసుకపోబడి, ఎట్లనో ఇంటికిచేరిన 13 ఏళ్ల ఫోర్తుఫారం విద్యార్థి భరద్వాజ, తిరుగా 25 తేదీ అపహరింపబడ్డాడు. అతని అదృష్టంకొద్దీ, తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యంకొద్దీ తెట్టువరకు లాగుకపోబడిన భరద్వాజ, ఏదో దైవశక్తి అడ్డుపడి తిరుగుముఖమై ఆరాత్రి 2 గంటలకు నెల్లూరు చేరాడు.

రెండుసార్లూ యీ బాలుడే అపహరింపబడడం ఆశ్చర్యాన్నికొల్పుతున్నది. దీనికికారణం ఏమిగా వుంటుందా అనేది వూహకందడంలేదు. భగవంతుడు సాయపడకుంటే తమబిడ్డ ఆశవదలుకోవలసివచ్చేదికదా అని అతని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. పాఠశాలలకుపోయే తమబిడ్డల భవిష్యత్తేమిటని, యీ వార్త విన్నవారు ఆందోళనచెందిపోతున్నారు.

12 తేదీ అపహరణ వృత్తాంతం పాఠకులకు ఇదివరకే తెలుసు– 'ఒక స్నేహితుని ఇంటికని బయలుదేరి. సుబేదారుపేట హోస్టలువద్ద గారడిచూస్తుండగా ఒక ముఖం తెలియని వ్యక్తిచే స్టేషనుకు తీసుకపోబడి, రైలుపెట్టెలో తోయబడి, తలపువెనుకగా సీటుకు కట్టివేయబడడం; రైలు ఒంగోలుకు చేరినతర్వాత ఆ వ్యక్తి బిస్కెట్లు తెస్తానని దిగిపోవడం, ఇంతలో ఈ బాలునిదుస్థితిని చూచిన ఒక వుద్యోగస్థుడు, కట్లువిప్పి, టిక్కెట్టు తీసిచ్చి, నెల్లూరు వరకు వచ్చి, రిక్షాఎక్కించి, బోసుబొమ్మవరకు వదలిపెట్టి వెనుదిరిగిపోవడం, భరద్వాజ ఇంటికి చేరడం అప్పుడు జరిగింది. తనను కాపాడిన వ్యక్తిపేరు అడిగినా చెప్పలేదని, కాని ఆ వ్యక్తివద్ద వుండిన బ్యాగ్‌మీద ఎస్. సుబ్బారెడ్డి ఇంజనీరింగ్‌వర్క్స్, మద్రాసు 17 అని వుండడం తాను చూచానని భరద్వాజ చెప్పాడు. తన అరను అతను తీసుకున్నాడనికూడా ఆ బాలుడన్నాడు.'

ఈ సంఘటన జరిగినప్పటినుండి భరద్వాజ తల్లిదండ్రులు జాగ్రత్తగానేవున్నారు. అతనిని ఎక్కడకు పోనివ్వకుండా, ఆరగనివ్వకుండా అప్రమత్తంగా వున్నారు. అప్పుడు పోలీసుకు రిపోర్టుచేయడం, పోలీస్ కొంతవరకు విచారించి విరమించుకోవడం జరిగినట్లుంది. 12 తేదీ సంఘటన మాసిపోతున్న సమయంలో 25 తేదీ మళ్ళీ జరగడం అందరికీ దిగ్భ్రమ గొలిపింది.

25 తేదీ సాయంత్రం ధిల్లుఖానుకు పోయి (బి. ఆర్. హైస్కూలు) అక్కడనుండి ట్రంకురోడ్డుమీదుగా రాజవీధిలోని ఆంజనేయస్వామి గుడికిపోయి అక్కడ కుళాయివద్ద చేతులు కాళ్ళు కడుక్కొని, తిరిగిరావడంలో పింఛిమిల్లువద్ద రోడ్డుమీద ఐదురూపాయల కాగితం ఒకటి పడివుండిందని, దాన్ని తొంగితీసుకుంటుండగా ఆ పాతవ్యక్తే వచ్చి నోట్లో హల్వావంటి మెత్తటిపదార్థం దురిగి

—కొరవ 5 వ పేజీలో

స్త్రీలకు మాత్రమే ప్రత్యేకంగా ప్రారంభమవుతున్న
పద్మా ట్యుటోరియల్ కాలేజి
( డాక్టర్ వ్యాకారరావుగారింటి ఎదురుగా )
శంకరాగ్రహారము – నెల్లూరు.
మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి., సెవన్తుఫారం., పి. యు. సి, అర్హులు చేసిన పరీక్షలకు వుత్తమశిక్షణ యివ్వబడును.
నిర్వాహకురాలు :–
ఎన్. పద్మావతి, బి. ఎ. ఆనర్స్, బి. ఎల్.,


స్వంత నివాస భవనాన్ని పిల్లల ఆస్పత్రికి దానంచేసిన
శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారికి
మా హృదయ పూర్వక అభినందనములు.
మధు ఏజన్సీస్ – వాస్ ఏజన్సీస్,
నెల్లూరు.

# ప్రమాదమా? విద్రోహమా?

## వరుసగా మూడవ ఏడు తిరునాళ్ల సమయంలోనే నర్రవాడమజరా దహనం!

విచిత్రమేకాదు, విపరీతం కూడా! వరుసగా మూడేళ్ల నుండి ఒక గ్రామం, ఒకే సమయంలో అగ్నికి ఆహుతి కావడమనేది ఘోరమైన విషయం. ఆ దురదృష్టకర గ్రామం ఉదయగిరి తాలూకా నర్రవాడ. వెంగమాంబ తిరునాళ్ళు ఆ గ్రామంలో ప్రతిసంవత్సరం చాల వేడుకగా జరుగుతుంది. 50, 60 వేల మంది జనాన్ని ఆకర్షిస్తుంది. ఈసంవత్సరంలోనే విషాదమూ సంప్రాప్తిస్తుండడం విచారకరమైన విషయం. మా మాటలెందుకు; ఆ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మాదాల తిమ్మయ్య ఆవేదనాపూరితమైన లేఖ చదవండి–

"...ఏమని వ్రాసేది? 1967 జూన్ 27, 28, 29 తేదులలో వెంగమాంబ తిరునాళ్ల సందర్భంగా మా గ్రామం మొత్తం అగ్నికి ఆహుతియైనది. 1965 తిరునాళ్లలో మా పంచాయతీలోని మరో పెద్ద గ్రామం వడ్డిపాళెం పూర్తిగా దహనమై చాల నష్టపడటం జరిగింది.

### పల్లెలు

ఈ సంవత్సరం ముందుగనే తిరునాళ్ళకు పూసకాలస్తారట అనే పుకార్లు విపరీతంగా వ్యాపించి చాల జాగ్రత్తగా కాపలావుండుట జరిగినది. ఆనవాయితీ రోజు తప్పింది. మరురోజు పెద్దవుత్సవము. ఆ రోజు కూడా జాగ్రత్తగనే వున్నారు. ఉత్సవము ప్రధానంగా పెద్దవీధులలో ముగిసినది. 19-6-68 తెల్లవారుజాము 4-30 అయినది. వడ్డిపాళెం గ్రామమునకు బాగ పైభాగము యిద్దరు నమకోయున్న కట్టెలొప్పు వాడికి నిప్పంటుకున్నది. అర్పడానికి జనం శక్తికొలదిగా కృషిచేసి ఎవరిల్లు వారు సర్దుకున్నారు. 50 వేల జనం చూస్తుండగనే 62 ఇండ్లు కాలిపోయినవి.

"వరుసగా మూడువర్షాయుములు ఒకే పద్ధతిగా, తిరునాళ్ళకే, పడమటిగాలి బాగ వుండేటట్టుచూచి నిప్పుపెడుతున్న విద్రోహుల లక్ష్యమేదో? గ్రామస్థులో, పరాయి వారో? వారేమి అవగాహన కాలేదు. కార

—కొరవ 7 వ పేజీలో



అటవీశాఖామాత్యులు శ్రీ ఎన్. చెంచురామానాయుడుగారు 11 తేది బొంబయిసందర్శించారు–అధికారికంగా.. ఆ సందర్భంలో బొంబయిలోవున్న నెల్లూరు ముత్యాల వర్తకులు నాయుడుగారి గౌరవార్థం తాజ్‌మహల్ హోటల్‌లో విందుచేసి ఘనంగా సన్మానించారు. నాయుడుగారు, ఆదపా వీరరాఘవయ్య, కె. వి. రామానాయ్య, పి. ప్రకాశరావు. పి. తిరుపతిరావు, కె. వి. రత్నం ప్రభృతులు చిత్రంలో వున్నారు.

## జమ్మిపాళెంలో ఘోర అగ్నిప్రమాదం

నెల్లూరుకు పదిహేనుమైళ్ళలో వున్న కోవూరు తాలూకా జమ్మిపాళెం 22 తేది మధ్యాహ్నం సమూలంగా దహనమైపోయింది. ఈపదేళ్లు, ఇటీవలి సంవత్సరాల్లో ఇంత ఆస్తి నష్టం జరిగిన అగ్ని ప్రమాదం లేదేమోననిపిస్తుంది.

మిట్టమధ్యాహ్న సమయం. ఎండ ఒకమంటగా భగ్గుమంటున్నది. అగ్నికి వాయువు తోడన్నట్లు పడమటిగాలి జోరున వీస్తున్నది. ఎవరో బీడీముక్కకాల్చి అర్పకుండా పడేశాడు. ఒకవ్యక్తి అజాగ్రత్త, గ్రామమంతటికి విపత్తును తెచ్చిపెట్టింది. 95 పూరిళ్ళు, 3 మిద్దెలు, 2 పెంకుటిళ్ళు, 34 పశువులకొట్టాలు, 100 పుట్ల ధాన్యం, 35 గడ్డివాములు, దిబ్బలు, రూ 8930 ల విలువగల కరెన్సీ; రూ 2500 ల ప్రాంసరీ నోట్లు, పత్రాలు, నేతపరికరాలు సర్వస్వం బూడిదైపోయినవి. కట్టుగుడ్డలు మిగిలినవి. మంటల ప్రజ్వలనము, పొగల పొగలవల్ల గ్రామస్తులెవ్వరూ దగ్గరకు పోలేకపోయారు. శ్రీ హెచ్. పి. ఖాన్‌గారి అధ్వర్యాన నెల్లూరు అగ్నిమాపకదళం వారు పోయిఆర్పారు. నష్టం రూ 5,73,600 అని అగ్నిమాపకదళంవారి అంచనా. లెక్కకే 6 లక్షలొస్తే; లెక్కలోకిరాని వస్తువుల విలువ ఎంత వుంటుందో వూహించవచ్చు.

చేనేత పారిశ్రామికులు ఎక్కువగా వున్న గ్రామం యిది. వీరిబ్రతుకుతెరువే బుగ్గిపాలైపోయింది. రైతులు తిండికి ఎత్తిపెట్టుకున్న గింజలేకాదు, పశుగ్రాసమే కాదు; విత్తనాలగింజలు, ఎరువు, వ్యవసాయ పనిముట్లు అన్నీ మంటల పాలయ్యాయి. ఈ మండుటెండల్లో గోడుగోడుమంటున్న జమ్మిపాళెం బాధితులకు యథాశక్తి సాయపడడం ప్రతి ఒక్కరి ధర్మం. దయార్ద్రహృదయులారా! ఒక్కసారి వారి ఘోష వినండి! —మా. వి.



ప్రముఖ పైకావ్యాపారులు, సహృదయులు, 'నవేరా' సోదరులు శ్రీయుతులు అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శ్యామసుందరరెడ్డిగారల తమ్ముడు; అమెరికావిద్యార్థి శ్రీ చంద్రమోహన్‌రెడ్డి బి. ఎ., ఎం. బి. ఎ. (యు. ఎస్. ఎ.); మద్రాసువాసి, ప్రముఖ కంట్రాక్టరు శ్రీ సత్యనారాయణరెడ్డి తనయ సౌభాగ్యవతి సులోచన.

వీరి వివాహం 13 తేది మద్రాసు న్యూవుడ్‌ల్యాండ్సులో ప్రముఖ అధికార, అనధికార అహూతుల సమక్షంలో శాస్త్రోక్తంగా జరిగింది.

## నూరేళ్లనాటి నెల్లూరు సంగతులు

### * ఒక దొంగను దుగ్గదరాకొట్టి చంపినందుకు నలుగురు కావలి పోలీసులకు యావజ్జీవ శిక్ష!
### * గొర్రెల దొంగతనానికి ఉరి శిక్షా!

:మూలం:
వెలుగుచూడని
క్రైరెల్ గ్రంథం
:సేకరణ:
బం. గో. రె.
ఎన్. ఎస్. కృష్ణమూర్తి

క్రైరెల్ తనగ్రంథంలో కేవలంఆనాటి (అంటే నూరేళ్ళ క్రితం) నెల్లూరు క్రైమ్ కథలనుగూర్చే గాకుండా యింకా అనేక విషయాలనుగూర్చి వ్రాశాడు. ఆ నానా విషయాలను గూర్చి ప్రస్తావించుకొనేదానికి ముందుగా, ఆయన పేర్కొన్న కొన్ని క్రైమ్ కథలనుగూర్చి వినదాం:

నెల్లూరుజిల్లా కావలిదగ్గర వొక దొంగతనం జరిగింది. ఆ దొంగతనం ఫలాని వాడు చేసివుంటాడని కావలి పోలీస్‌వారు అనుమానపడ్డారు. వాణ్ణి పట్టుకొచ్చి కావలి పోలీస్‌స్టేషన్‌లో పడేశారు. వాడి దగ్గర నుండి విషయం రాబట్టేదానికోసంగా నలుగురు పోలీసులు వాడిచుట్టూచేరి ఆ రాత్రి వాణ్ణి దుంగదరా కొట్టారు. వాడే విషయమూచెప్పలేదు, ఆ దొంగతనం చేసినట్టు వాడిచేత వొప్పించాలని, ఈ నలుగురు పోలీసులు వాణ్ణి నానాహింస పెట్టారు; ఎంతగా హింసించారంటే ఆ దెబ్బలకు వాడు ఆ రాత్రికిరాత్రే నిలువునా చచ్చి పూరుకున్నాడు.

— కొరవ 7 వ పేజీలో


జిమ్మీవాం లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్లీహన్ వ్యాధులకు

మా డాక్టరు ప్రతినెలా వచ్చెదరు

| ప్రదేశం: | తేది: | సమయం; పగలు: | అడ్రసు: |
|---|---|---|---|
| నెల్లూరు | 4 | 9 నుండి 12 వరకు | అజంతా హోటల్ - ట్రంకురోడ్డు. |
| తిరుపతి | 5 | 9 నుండి 12 వరకు<br>3 నుండి 5 వరకు | భీమాహోటల్ అన్నెక్సి - లాడ్జింగు సెక్షన్. |
| చిత్తూరు | 6 | 9 నుండి 12 వరకు | ఓరియంటల్ లాడ్జి, హైరోడ్డు. |
| చీరాల | 13 | 9 నుండి 12 వరకు | రాజమహల్ లాడ్జి, రైల్వేస్టేషన్‌వద్ద. |
| గుంటూరు | 14 | 9 నుండి 12 వరకు | ది మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| తెనాలి | 15 | 9 నుండి 12 వరకు | కన్యకాపరమేశ్వరీ సత్రము. |
| రాజమండ్రి | 16 | 9 నుండి 12 వరకు<br>2 నుండి 4 వరకు | ఈశ్వరదాస్ అండ్ కో., యిన్నిస్‌పేట. |
| విజయవాడ | 17 | 9 నుండి 12 వరకు<br>2 నుండి 4 వరకు | మోడరన్ కేఫ్ - లాడ్జింగు సెక్షన్ గాంధీనగర్. |

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు
1-8-522/18-ఎ, చిక్కడపల్లి - (స్వరాజ్ హోటల్ వెనుక.)
ముషిరాబాద్ పోస్టు - హైదరాబాదు - 20. (ఆం. ప్ర.)
Telephone : 34061.

